

కల అంటే నిద్రలో వచ్చేది కాదు...
నిద్రపోనివ్వకుండా చేసేది
- ఏపీజే అబ్దుల్ కలాం


# జనస్వరం
అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900




సంపుటి : 1 | సంచిక : 64 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (17-10-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


### యూపీహెచ్సీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని

## విధులకు దూరం చేయడం భావ్యం కాదు

- కోవిడ్‌లో ధైర్యంగా ఆ ఉద్యోగులు చేసిన సేవలను గుర్తించాలి
- జనసేనని పవన్ కల్యాణ్



హైదరాబాద్, (జనస్వరం) : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (యూపీహెచ్సీ) అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న 1700 మంది ఉద్యోగులను వారి బాధ్యతల నుంచి ఒక్కసారిగా దూరం చేయడం బాధాకరమని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఏళ్ల తరబడి ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్‌నర్సులుగా, ల్యాబ్ టెక్నీషియన్లుగా, ఎఎన్ఎంలుగా, ఫార్మసిస్టులుగా.. ఇలా అనేక బాధ్యతల్లో పని చేస్తున్న వారిని రోడ్డునపడేశారన్నారు. యూపీహెచ్సీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు తమ బాధలను, ఆవేదనను జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. పేద రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవల్లో భాగంగా తమ విధులను చేపడుతున్న వారిని అందుకు దూరం పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కరోనా ఫస్ట్ వేవ్, సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న సమయంలో యూపీహెచ్సీల్లో విధులు నిర్వర్తిస్తున్న వీరంతా ఎంతో ధైర్యంగా సేవలు చేశారన్నారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా ముందుకే వెళ్లారు. టెస్టుల నుంచి వ్యాక్సినేషన్ వరకూ ఎన్నో కీలక విధుల్లో పని చేశారు. అందుకు తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉండగా – ఉద్యోగ భద్రత లేకుండా చేయడం భావ్యం కాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అవుట్ సోర్సింగ్ విధానంలో మరో ఏజెన్సీని తీసుకున్నాం కాబట్టి పాతవారికి పని లేదు అని చెప్పడంలో అర్థం లేదు. ఏజెన్సీ మారితే ఉపాధి పోవాలా? కొత్త ఏజెన్సీ కోసం ఉన్న ఉద్యోగులను బలి చేస్తారా? లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి... ఇప్పుడున్న ఉద్యోగుల సేవల్ని నిలిపివేయడం ఏమిటి? యూపీహెచ్సీల్లో

మిగతా 2లో...

## రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది

- ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పింది అక్షర సత్యం
- రూ.6 లక్షల కోట్ల మేర అప్పుల్లో ఉందని చెప్పారు
- ఈ అంశంపై అన్ని వర్గాల వారూ ఆలోచించాలి.. చర్చించాలి..
- వేల కోట్ల రుణాలు తెచ్చి ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు
- వెలిగొండ ప్రాజెక్టుపై జగన్ మాట తప్పారు
- నిర్వాసితులకు అండగా జనసేన పోరాటం చేస్తుంది
- మార్కాపురం సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



ప్రకాశం, (జనస్వరం) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధఃపాతాళానికి పడిపోయిందని, ఇదే విషయాన్ని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్రం రూ. 6 లక్షల కోట్ల అప్పుల్లో ఊబిలో కూరుకుపోయిందని, ఆంధ్రప్రదేశ్ అనగానే రుణాల కోసం వచ్చారా అనే అడిగే పరిస్థితికి రాష్ట్ర పరువును దిగజార్చడం సిగ్గుచేటన్నారు. మున్సిపాలిటీల్లో నిధులు లేవు, పంచాయతీల్లో నిధులు లేవు.. తీసుకొస్తున్న రుణాలు ఎటు పోతున్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జనసేన పార్టీ కార్యాలయానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. మార్కాపురం నియోజకవర్గం పరిధిలో పొదిలి నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కాపురంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడిన అంశంలో లోతైన అర్థం ఉంది. ఈ రోజు దేశం మొత్తం మన వైపు చూస్తూ.. ఇన్ని లక్షల కోట్ల రుణాలు తీసుకెళ్లి

మిగతా 2లో...

### రాష్ట్రంలో ఇకపై

## దీపాలు వెలిగించుకొని బతకాల్సిందే

- విద్యుత్ నష్టాలు పాలకుల చేతగానితనమే
- ఆ నిర్వాకానికి జనం శిక్ష అనుభవించాలా?
- ట్రూ అప్ చార్జీల పేరుతో జనాన్ని చావగొడతారా?
- అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్



అనంతపురం, (జనస్వరం) : రాష్ట్రంలో ప్రజలు కరెంట్ వాడకం మానేసి మళ్ళీ దీపాలు వెలిగించుకొని బతకాల్సిందేనని జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ మాట్లాడుతూ జనం గగ్గోలు పెడుతుంటే విద్యుత్ శాఖ మంత్రి బాలినేని ప్రత్యేక విమానాల్లో క్యాసినోలకు వెళ్తారని, ఎప్పుడో వచ్చిన విద్యుత్ నష్టాలను పూడ్చు కొనేందుకు జనం నెత్తి మీద రూ.8 వేల కోట్ల భారంవేయాలని ప్రభుత్వం నిర్ణయిం చుకొని ముక్కుపిండి వసూలు చేయడం కచ్చితంగా నిరంకుశన్నీ చూపిస్తోందన్నారు. విద్యుత్ నష్టాలు అనేవి ప్రజల వాడకం వల్ల రావు అని, పాలకుల చేతగానితనం, మితిమీరిన అవినీతివల్ల వస్తున్నాయని, అందరికీ తెలుసు అని అలాగే వాళ్ళ తప్పుడు పనులు, నిర్వాకాలకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ద్వారా యూనిట్ విద్యుత్ రూ. 2.70పై.కు ఇస్తుంటే వైసీపీ ప్రభుత్వం మాత్రం యూనిట్ రూ. 5.50పై నుంచి రూ. 8

మిగతా 2లో...


ఉద్యమాలతో పాటు ఎన్నికల సమయంలోనూ బీసీలు ఏకం కావాలి 2లో

భక్తులు ప్రసాదం కూడా నోచుకోవట్లేదు 3లో

"సీఎం.. డౌన్ డౌన్.." అంటూ మార్మోగిన ఇంద్రకీలాద్రి 4లో

వైసీపీకి మళ్లీ ఛాన్సు ఇచ్చే పరిస్థితి లేదు 5లో


## ఖమ్మంలో "జనంలోకి జనసేన" కార్యక్రమం ప్రారంభం



ఖమ్మం (జనస్వరం) : తెలంగాణ రాష్ట్రంలో తొలి ప్రయత్నంగా ఖమ్మం జిల్లా కేంద్రం నుండి జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రాం తాళ్లూరి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు "జనంలోకి జనసేన" కార్యక్రమం ప్రారంభించిన స్థానిక జనసేన నాయకులు, వీరమహిళలు. జనసేన నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయాలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## యూపీహెచ్సీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని విధులకు దూరం చేయడం భావ్యం కాదు

అనుభవం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లో కొనసాగించాలన్నారు. ఈ చిరుద్యోగులకు జనసేన పార్టీ బాసటగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు.

## రాష్ట్రంలో ఇకపై దీపాలు వెలిగించుకొని బతకాల్సిందే

వరకూ వెచ్చించిందని, ప్రైవేట్ ప్లాంట్స్ నుంచి కొనడం వెనక ఉన్న గూడుపుఠాణీ ఏమిటి? అని ఓ వైపు అవినీతి చేస్తూ మరో వైపు జనాన్ని చార్జీల పేరుతో చావగొట్టడమే వైసీపీ సిద్ధాంతంలా ఉందన్నారు. మితిమీరిన అవినీతికి పాల్పడుతూ టూ అప్ ఛార్జీలు లాంటివి వేసి జనంపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. ఇక రాబోయే రోజుల్లో జనం కరెంట్ వాడకం మానేసి మళ్ళీ దీపాలు వెలిగించుకొని బతకాల్సిందేనని, అసలు కరెంట్ వాడకం మానేసి ట్రూ అప్ ఛార్జీలు వేసి ప్రజల జేబులు కొల్లగొట్టేయడానికి ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. ఈ రెండేళ్ళల్లో జగన్ మోహన్ రెడ్డి సాధించి ఘనత ఏమిటయ్యా అంటే.. జనాన్ని మళ్ళీ రాతి యుగం వైపు నడిపించడమే, నీరోగా పేరుపొందిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఇప్పటి వరకూ ట్రూ అప్ చార్జీలపై వివరణ ఇవ్వలేదన్నారు. పాలకుల పాపాలకు జనం ఎందుకు శిక్ష అనుభవించాలని అనేదానికి సమాధానం చెప్పాలన్నారు. జనం విద్యుత్ చార్జీలతో బెంబేలెత్తిపోతుంటే బాలినేని మాత్రం ప్రత్యేక విమానాలు వేసుకొని విదేశాలకు వెళ్ళి క్యాసినోల్లో గడుపుతున్నారన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి ప్రజా క్షేమంపై ఏ మాత్రం బాధ్యత లేదని అర్థం అవుతోందన్నారు. పాలన చేయమని అవకాశం ఇస్తే అవినీతి చేస్తూ మట్టి, ఇసుక, గనులు, మద్యం అన్నింటా దోపిడీ సాగిస్తున్నారన్నారు. ఇది చాలదు అన్నట్లుగా జనం నెత్తిన విద్యుత్ ఛార్జీలు భారం వేస్తున్నారని, అంతకు ముందు ఆస్తి పన్ను, చెత్త పన్ను వేశారు. విద్యుత్ లేకపోతే పరిశ్రమలు ఎలా వస్తాయి? పరిశ్రమలు లేకుండా యువతకు ఉపాధి ఉద్యోగాలు ఎలా లభిస్తాయి? ఈ నిరం కుశ పాలనపై పోరాటం చేస్తామని జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఖమ్మంలో "జనంలోకి జనసేన" కార్యక్రమం ప్రారంభం

స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని అన్నారు.

# రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది

(మొదటి పేజీ తరువాయి)

ఏం చేస్తున్నారని ఆశ్చర్యపోతున్నారు. ఇన్ని లక్షల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం.. పదిమంది యువతకైనా ఉద్యోగాలు ఇచ్చిందా? కనీసం కొత్త రోడ్లు కాదు ధ్వంసమైన రోడ్డును మరమ్మతులు చేసిందా? ముఖ్యమంత్రి నాలుగు గోడల మధ్య పరిమితమైతే.. సలహాదారులు వచ్చి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు" అని అన్నారు.

**- ఫోటో పెట్టుకుంటే సరిపోదు**

"వెలిగొండ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ శంకుస్థాపన చేసినప్పుడు నేను కూడా వచ్చాను. మూడు జిల్లాలకు ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. 43 టిఎంసి నీటిని స్టోర్ చేసి దాదాపు 4.5 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేయడానికి ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ఆదునిక టెక్నాలజీ ద్వారా స్వరంగాలు తవ్వి ఈ ప్రాంతానికి నీరు ఇవ్వాలని ఆనాడు నిర్ణయించారు. ఈ రోజు ఆయన పేరు చెప్పుకొని, ఆయన ఫోటో పెట్టుకొని ఇంటింటికి తిరిగి పాదయాత్ర చేసి, ముద్దులు పెట్టి ముఖ్యమంత్రి అయ్యారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ ఏమైంది. ఎందుకు ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారు. మాట తప్పను మడమ తిప్పను అని గొప్పగా చెప్పుకొనే మీరు ఎందుకు కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా వెలిగొండ ప్రాజెక్టుపై సమగ్ర నివేదికలు తెప్పించుకొని, ప్రాజెక్టు అంచనాలు, నిర్వాసితులకు పునరావాసం, చుట్టు పక్కల ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి ఎన్ని కోట్లు ఖర్చవుతుందో కచ్చితంగా అంచనాలు వేసుకోండి. ఏదో పబ్లిక్ మీటింగ్‌లో మూడు ముక్కలు చెప్పి వెళ్లిపోతే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తిగా న్యాయం జరిగే వరకు పవన్ కళ్యాణ్ మీకు అండగా ఉంటారు. అవసరమైతే మీకోసం పోరాటం చేస్తారు".

**- చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి జరిగేది**

పీఠమెక్కిన పాలకుల్లో చిత్తశుద్ధి ఉంటే ప్రకాశం జిల్లా ఎప్పుడో అభివృద్ధి చెందేది. ఇక్కడ ప్రకృతి వనరులకు లోటు లేదు. ప్రజల్లో కష్టపడే మనస్తత్వం ఉంది. కుటుంబాలను పోషించుకోవడానికి పొట్ట చేతపట్టుకొని పక్క జిల్లాలకు వలసలు పోతున్నారు. ఇలాంటి వారిని చూసైన సీఎం మనసు కరగడం లేదు. ఈ ప్రాంతంలో ఎన్నో గనులున్నాయి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించవచ్చు. మార్కాపురం అంటే పలకల పరిశ్రమకు ఏమన్. ఇప్పుడు ఆ పరిశ్రమ ఏమైపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 40 వేల మంది ముస్లిం సోదరులు ఉన్నారు. వారి సంక్షేమాన్ని గాలికొదిలేశారు. వారిని ఉన్నత చదువులు చదివించి ఉద్యోగాలు వచ్చేలా ఎందుకు చేయలేరు? వ్యాపారాలు చేసుకోవడానికి అవసరమైన రుణాలు ఇచ్చి ఆదుకోలేరా? మీలో నిజంగా నిజాయతీ, చిత్తశుద్ధి ఉంటే ఇవన్నీ సాధ్యమే. కులాలు, మతాలకు అతీతంగా మాట్లాడే వ్యక్తి పవన్ కళ్యాణ్. సమాజంలో ముస్లిం సోదరులకు సరైన స్థానం కల్పించే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుంది.

**- ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ లేదు**

తాడేపల్లికి కూతవేటు దూరంలోనే అత్యాచారం జరిగితే బాధితురాలికి ఇప్పటి వరకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి.. ఈ ప్రాంతానికి ఏం న్యాయం చేస్తారు. అందుకే ప్రజలకు అండగా నిలబడే నాయకులను ఎన్నుకోవాలి. వైసీపీ నాయకులకు ల్యాండ్ సెటిల్మెంట్లలో ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంపై లేదు. రాబోయే రోజుల్లో పెరిగిన విద్యుత్ ఛార్జీలపై ఉద్యమిద్దాం... సిద్ధమవ్వండి. అందరం కలిసి కష్టపడితే మంచి రోజులు వస్తాయి. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.పాకనాటి గౌతంరాజ్, జిల్లా నాయకులు పులి మల్లికార్జున్, చిట్టెం ప్రసాద్, చీకటి వంశీ, మలగా రమేష్, సాదిక్, తిరుమలశెట్టి వీరయ్య, వరికూటి నాగరాజు తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతో పాటు ఎన్నికల సమయంలోనూ బీసీలు ఏకం కావాలి

**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** బీసీలు హక్కుల కోసం ఉద్యమించే సమయంలో అంతా ఏకమవుతున్నారనీ, ఎన్నికల సమయానికి మాత్రం విడిపోతున్నారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బీసీల ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. 2024 ఎన్నికల సమయానికి బీసీలు స్పష్టమైన అజెండాతో ఉండాలన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి చెందిన పలువురు నాయకులు పవన్ కళ్యాణ్ ని కలిశారు. 23వ తేదీన హైదరాబాద్ లో బీసీ సంక్షేమ సంఘం నిర్వహించే జాతీయ స్థాయి సెమినార్ కి పవన్ కళ్యాణ్ ని ఆహ్వానించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి కులగణన, రిజర్వేషన్ల కల్పనలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమం తాలూకు భావ వ్యాప్తికి నేను కట్టుబడి ఉన్నాను. అధికారానికి దూరంగా ఉన్న కులాల కోసం పని చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఆ కులాలకు స్వయం ప్రతిపత్తి, రాజ్యాధికారం తీసుకురావాలన్నదే నా ఆకాంక్ష. బీసీల హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమం తాలూకు భావ వ్యాప్తిని ఇంకా ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ఏళ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్నా అసలు సమయానికి ఆచరణకు నోచుకోవడం లేదు. అందుకు రాజకీయపరమైన అవగాహన అవసరం. అందుకు సంబంధించి మథనం జరగాలి. యువతకు నాయకత్వాన్ని అప్పగించాలి. రాజకీయంగా ముందుకు వెళ్లాలి. బీసీ ఉద్యమానికి మద్దతుగా నా వంతుగా ప్రతి వేదిక మీద మాట్లాడుతాను" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బి. మహేందర్ రెడ్డి, తెలంగాణ ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్, పార్టీ నాయకులు ప్రజీత్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యర్రా సత్యనారాయణ, జక్కల వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శులు సుధాకర్ ముదిరాజ్, పెద్దవరపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు




**కడప, (జనస్వరం) :** రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక మిషన్ పాఠశాలలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర 49వ జన్మదినం పురస్కరించుకొని జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు చిట్వేల్ మండల జనసైనికులు మాదాసు నరసింహ, హరి రాయల్, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా రక్షణ బ్లడ్ బ్యాంక్ వారి పర్యవేక్షణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 35 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నాకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, నాపై అభిమానంతో జన్మదిన వేడుకలు ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా మాదాసు నర సింహ మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్ట పడుతూ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకత సంతరించుకుని కార్యకర్తల కు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాగేంద్ర అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, కలియుగ వైకుంఠ నాథుని మనస్ఫూర్తిగా వేడుకొంటున్నామని ఈ సందర్భంగా చిట్వేలు మండలం జనసేన తరపున తెలియజేశారు.

# వాల్మీకి, బోయలఅభివృద్ధికి పాటు పడాలి

### జనసేన మద్దతు కోరుతూ అనంత జిల్లా నాయకుల మీడియా సమావేశం

**అనంతపురం (జనస్వరం) :** వాల్మీకి, బోయలను ఆదుకోవాలని, వాల్మీకి బోయలు అభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా ఆదివారం రోజున 14 నియోజకవర్గాల వాల్మీకి ముఖ్య నాయకులు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 20న వాల్మీకి జయంతిని ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలని 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో హామీ ఇచ్చి ఇంతవరకు కనీసం వాల్మీకి బోయల కోసం పోరాటం చేయకుండా గాలికి వదిలేశారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి దానిపై ఎటువంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్ల వాల్మీకి బోయలు రాజకీయాల కతీతంగా అనంతపురం జిల్లాలోని ప్రతి గ్రామం నుండి జనసేన పార్టీకి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. ప్రతి నియోజకవర్గం నుండి వాల్మీకి కుల పెద్దలు వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి వాల్మీకి బోయల సమస్యలని వినతిపత్రం ద్వారా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ.వరుణ్ ద్వారా వాల్మీకి కుల పెద్దలు వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ఇచ్చే రకంగా కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాకార్యదర్శి రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి, జయమ్మ, రాజేష్, మారెష్, వెంకటేశు, మేకల ఈశ్వర్, టీ.రమేష్, శేషాద్రి, శివయ్య, అదినారయన, చరణ్, ప్రతాప్, నాగేంద్ర, చంద్రశేఖర్, గోపాల్, ఆంజనేయులు, వంశీ కృష్ణ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు ప్రసాదం కూడా నోచుకోవట్లేదు

- సీఎం జగన్ రెడ్డి దంపతులతో కలిసి తిరుమల శ్రీవారికి, బెజవాడ కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.
- మతాల మధ్య చిచ్చు పెట్టాలని మంత్రి వెల్లంపల్లి కుట్ర చేశారు. అందుకే మూడు రోజుల నుంచి స్పందించడం లేదు.
- రాజకీయ లబ్ధి కోసమే ఈ కుట్ర
- మంత్రి వెల్లంపల్లికి రాజకీయ సమాధి కట్టండి.
- అన్యమత ప్రచారంపై మల్లాది విష్ణు ఎందుకు స్పందించలేదు
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ప్రశ్నల వర్షం



**విజయవాడ, (జనస్వరం) :** అమ్మవారి భక్తులు పులిహోర ప్రసాదానికి కూడా నోచుకోకపోవడం దురదృష్టకరమని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలియుగదైవం వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి సతీసమేతంగా ఈ ఏడాది అయినా వెళ్తే బాగుంటుందని అన్న వదినలను కళ్ళారా చూసుకోవాలని రాష్ట్ర ప్రజల ఆరాటపడుతున్నారని అన్నారు. కనకదుర్గమ్మ ఆలయాన్ని కూడా సీఎం జగనన్న దంపతులతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. హిందువుల ఆచార వ్యవహారాల ప్రకారం ఒక్కొక్కరుగా వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించకూడదని, కావాలంటే మీ ఆస్థాన స్వామిజి స్వరూపానంద సరస్వతిని సంప్రదించాలన్నారు. దసరా ఉత్సవాల మొదటి రోజున అన్యమత ప్రచారానికి బాధ్యత వహిస్తూ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రాజీనామా చేయాలన్నారు. ఈ ఘటన వెల్లంపల్లి శ్రీనివాస్ ఇంటి సందు చివర జరిగింది, వారే కావాలనే చేయించారు, అందుకే ఈ ఘటనపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టాలని మంత్రి కుట్ర చేశారని, ఈ అంశాన్ని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు గ్రహించి మంత్రి వెల్లంపల్లికి రాజకీయంగా సమాధి కట్టాలన్నారు. గతంలో కూడా ముస్లిం మహిళలు పంజా సెంటర్ లో ఉద్యమిస్తుంటే వారిపై కూడా కుట్ర చేసిన అంశాన్ని ముస్లింలు నేటికీ మర్చిపోలేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం హిందూ ముస్లిం క్రిస్టియన్ ల మధ్య విభేదాలు సృష్టించడానికే మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ పని చేశారని, అందుకే అన్యమత ప్రచారం పై స్పందించడం లేదని, హిందువులు ముస్లిం క్రిస్టియన్ సోదరులు ఈ అంశాన్ని గ్రహించి మంత్రి వెల్లంపల్లికి బుద్ధి చెప్పాలన్నారు. ఈఓ భ్రమరాంబ ఐ అండ్ పీఆర్‌కు సంబంధం లేదంటే మరి ఎవరికి సంబంధం? మంత్రి వెల్లంపల్లికి శ్రీనివాస్‌కి సంబంధం ఉందని చెప్పకనే చెప్పారా? ఈ ఘటన దసరా ఉత్సవాలులో జరగలేదా? ఎవరికి వారే తప్పించుకోవడంపై పోలీస్ శాఖ, కలెక్టర్ దృష్టి సారించి అమ్మవారి భక్తుల అనుమానాలను నివృత్తి చేసే విధంగా వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు భక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిదింటి తర్వాత క్యూ లైన్ లోకి ఎవరు రమ్మన్నారు దర్శనం రేపు చేసుకోవచ్చు కదా అని ఈ ఎమ్మెల్యే చెప్పకపోతే భక్తులకి తెలియదా? బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న మల్లాది విష్ణు అన్యమత ప్రచారంపై ఎందుకు స్పందించడం లేదని, సమదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమ్మవారి భక్తులు పులిహోర ప్రసాదానికి కూడా నోచుకోకపోవడం దురదృష్టకరమని, తిరుమలలో వెంకన్న స్వామి లడ్డు ప్రసిద్ధి, అన్నవరంలో సత్యనారాయణ స్వామికి గోధుమ నూకప్రసాదం ప్రసిద్ధి, కనకదుర్గ అమ్మవారికి పులిహోర ప్రసిద్ధి ఈ దసరాకి అమ్మ భక్తులు పులిహోర ప్రసాదానికి కూడా నోచుకోలేదని, ఆలయ ఈఓ అధికారులు దేవాదాయ శాఖ మంత్రి కనీసం అమ్మవారి భక్తులకు పులిహోర ప్రసాదం అందించలేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. వైసీపీ నాయకులు దృష్టంతా అమ్మవారి భక్తులు కానుకలు హుండీలో వేస్తే కాంట్రాక్టల రూపంలో దోచుకోవడం పైనే ఉందని ఎద్దేవా చేశారు. బ్రాహ్మణ వీధిలో దేవస్థానానికి చెందిన కార్లలో వైసీపీ నాయకులు మంత్రికి చెందినటువంటి వ్యక్తులు ఈ కార్లను ఉపయోగించుకుంటూ అమ్మవారి దర్శనం చేస్తున్నారని ఇదంతా సబబు కాదని, వైసీపీ నాయకులకు ఎంతో కొంత దక్షిణ చెల్లించుకుని ఈ దర్శనాలు కావాలంటే బ్రాహ్మణ వీధిలో మంత్రి ఇంటివద్ద లేదా కార్యాలయం వద్దకు వెళ్లి ఇస్తే సరిపోతుందన్నారు.

## కుప్పంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**కుప్పం, (జనస్వరం) :** కుప్పం నియోజకవర్గ స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా ముందుకు వెళ్లాలి. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తగిన సూచనల గూర్చి కుప్పం ఇంఛార్జ్ వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలో పూర్తయిన క్రియాశీలక సభ్యత్వ కిట్లను జిల్లా అధ్యక్షులు పి. హరిప్రసాద్ సమక్షంలో క్రియశీలక సభ్యులకు అందజేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు తన వ్యక్తిగత సంపాదన నుంచి కార్యకర్తల శ్రేయస్సు నిమిత్తం కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌దే అనీ, ఈ సభ్యత్వంతో పాటు సభ్యులకు ఇచ్చిన భీమా సౌకర్యంతో ప్రమాదం జరినపుడు, వైద్యం నిమిత్తం రూ. 50,000లు ప్రాణహాని జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు రూ 5,00,000 ఇస్తూ పార్టీ తరపున భరోసా కల్పిస్తున్నామని, దేశంలో మరే రాజకీయ పార్టీల్లో లేని సౌకర్యం జనసేన పార్టీ కలగజేసింది.

రానున్న రోజుల్లో అన్నీ నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వా లు పూర్తి చేసి బలమైన కమిటీలు ఏర్పరు చుకొని, సామాన్యుడికి అండగా నిలుస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శులు, లీగల్ సెల్ అధ్య క్షులు మండల స్థాయి, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి కులాన్ని ఎస్టీలోకి చేర్చేలా ప్రయత్నించాలి



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల వాల్మీకి ముఖ్య నాయకులు అందరూ కలిసి వెనుకబడిన వాల్మీకి కులాన్ని ఎస్టీలోకి చేర్చేలా ప్రయత్నించాలని అలాగే ఈ విషయం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డికి వాల్మీకి ముఖ్య నాయకులు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం మీద చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మొన్న కొత్తచెరువుకి వచ్చినప్పుడు వాల్మీకుల గురించి మాట్లాడడం జరిగిందన్నారు. అలాగే కులవృత్తి లేని కుటుంబాలను ఈ ప్రభుత్వం ప్రోత్సహించాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ కూడా చేయడం జరిగిందన్నారు. ఖచ్చితంగా వీరు చెప్పినవన్నీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చిలకం మధుసూదన్ రెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకే ఈశ్వరయ్య, రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, వెంకటేష్, రమేష్, శివయ్య, తలారి నాగేంద్ర, చంద్రశేఖర్, గోపాల్, దేవేంద్ర, వంశీ, సురేష్, అజయ్, ప్రతాప్, ఆదిశేషు, నరేష్, శివయ్య, వంశీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

### జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం



**కర్నూలు (జనస్వరం) :** ఎమ్మిగనూరు పట్టణంలో 30వ వార్డు చెన్న కేశవ కాలనీలో నెల కొన్న డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలంటూ స్పందన కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ లు మాట్లా డుతూ కాస్త వర్షానికి కాలనీ మొత్తం జలమయం అవుతుందని దీని వల్ల కాలనీలో నివసిస్తున్న వృద్ధులు దివ్యాంగులు చాలా అవస్థలు పడుతున్నారని ఇదే కాకుండా వర్షపు నీళ్లు ఆగడం వల్ల కాలనీ వాసులకు డెంగు మలేరియా లాంటి విషజ్వరాల బారిన పడుతు న్నారన్నారు. కనుక అధికారులు ఇప్పటికైనా స్పందించి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణం రవి, రమేష్, వినయ్, గోపి, ప్రసాద్, పవన్, చిన్న పాల్గొన్నారు.

## ఏపీ సర్కారుపై ఎమ్మార్వోకి ఫిర్యాదు



**విజయనగరం, (జనస్వరం) :** చీపురుపల్లి నియోజకవర్గం మెరక ముడిదాము గ్రామంలో అర్హులైన వారి పింఛన్లును తొలగించిన సర్కారుపై హైకోర్టు లాయర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. వారు మాట్లా డుతూ ఏపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలోను అర్హులైన పింఛన్లను అన్యా యంగా తొలగించడం దారుణమన్నారు. అలాగే శివరం అనే గ్రామ పంచాయతీలో జనసేన సైనికులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలవలస యశస్విని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేష్, బోడసింగి రామ కృష్ణ, తవిటి నాయుడు, రేగిడి లక్ష్మణ్ రావు, ఉపేంద్ర, రాంబాబు, ఏసు, చిన్నం నాయుడు, వినోద్ కుమార్, గణేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ కుటుంబానికి ఆర్థిక సాయం



చంద్రగిరి, (జనస్వరం) : చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు గ్రామంలో ఇద్దరు యువతులు నివాసముంటున్నారు. పెద్ద యువతికి 29 సం, చిన్న యువతికి 25 సం. వారి తల్లి కొన్ని సంవత్సరాలు క్రిందట చనిపోయారు. తండ్రి 2 నెలల కిందట ఒక ఆక్సిడెంట్‌లో చనిపోయారు. అప్పటినుండి ఇద్దరు యువతులు ఎవరి తోడు లేకుండా నివాసముంటున్నారు. 5 రోజుల కిందట పెద్ద అమ్మాయి పేరు కలీమ దామలచెరువులో రోడ్డులో వెళ్తా కళ్లు తిరిగి పడిపోతే కొంత మంది యువకులు చూసి అంబులెన్సుకు కాల్ చేసి తిరుపతి రుయాకు కు పంపించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా ఆమెకు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయిందని ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆపరేషన్ ఎటువంటి ఫీజు లేకుండా చేస్తామని, మెడిసిన్స్ ఖర్చులు మాత్రం ఉంటాయని చెప్పారు. కానీ తల్లి తండ్రి లేని వాళ్ళు ఎలా భరించుకోగలరు. ఈ సమస్యని దామలచెరువు జనసేన పార్టీ నాయకుల దగ్గరకు తీసుకొచ్చారు. చంద్రగిరి జనసేన పార్టీ తరపున తిరుపతి రుయాకు వెళ్లి ఆ యువతిని పరామర్శించి రూ.26,000 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దామలచెరువు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో
## రక్తదాన శిబిరం ఏర్పాటు



పలాస, (జనస్వరం) : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పలాస మండలం అట్టుకోటా గ్రామంలో అట్టుకోట యువత సహకారంతో శ్రీ పవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 23 మంది యువత రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసిన లిమ్మాన మధుసూధన రావు, పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు. అట్టుకోటా సర్పంచ్ దువ్వాడ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు, అట్టుకోట సచివాలయం సెక్రటరీ చిరంజీవి, పల్లి హరికృష్ణ, అధ్యక్షులు కొల్లి పాల్గునరావు, ట్రెజరర్ హనుమంతు జనార్ధన్, జాయింట్ సెక్రటరీ రుంకు తరకేశ్వరరావు, సలహాదారులు హనుమంతు వెంకటరావు మాస్టర్, ఫౌండర్ మజ్జి భాస్కరరావు, సభ్యులు మజ్జి హేమరావు, కుప్పాయి సునీల్, తరుణ్, ఆసవన్న బాలరాజు, అశోక్, ప్రదీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# "సీఎం.. డౌన్ డౌన్.." అంటూ మార్మోగిన ఇంద్రకీలాద్రి

- అరగంటపాటు భక్తుల నినాదాలు
- హిందూ ప్రజల మనోభావాల పట్ల సీఎంకు చిత్తశుద్ధి ఉంటే.. వెల్లంపల్లి శ్రీనివాస్ ని బర్తరఫ్ చేయాలి
- దసరా ఉత్సవాల తొలి రోజు నుంచి చివరి వరకు అన్నీ అనర్థాలే
- దసరా ఉత్సవాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం




విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల నిర్వహణలో దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. ఆయన దండుపాళం గ్యాంగ్ కు కాంట్రాక్టులు కట్టబెట్టి దోచుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. అందుకే ఈ యేదాది అధికారుల మధ్య సమన్వయం లేకుండా పోయిందన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట మసకబారిందని, సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని, అమ్మవారి ఆలయ చరిత్రలో ఓ సీఎంను ముప్పై నిమిషాల పాటు డౌన్ డౌన్ అని నినదించిన అంశం ఎప్పుడూ లేదని తెలిపారు. దసరా రోజు.. అరగంట పాటు భక్తులతో ఆవేదనతో డౌన్ డౌన్ అన్నారంటే.. అసమర్ధ మంత్రి వెల్లంపల్లి చేతకాని తనమే కారణమన్నారు. హిందూ ప్రజల మనోభావాల పట్ల సీఎం కు చిత్తశుద్ది ఉంటే.. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలు దోచుకుంటున్నట్లు ఆధారాలతో ఉన్నా.. సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దసరా ఉత్సవాల తొలి రోజు నుంచి చివరి వరకు అన్నీ అనర్థాలేనని, మొదటి రోజున అంతరాలయ ప్రాంగణంలో ఎలక్ట్రిషన్ మృతి చెందడం, అన్యమత ప్రచారం, మూలానక్షత్రం రోజున మతవిద్వేషాలు రెచ్చగొట్టే లాగా ఘాట్ రోడ్డుపై బ్యానర్లు ఏర్పాటు, చివరి రోజున గంటల పాటు భక్తులను నిరీక్షించేలా చేసి.. ఇబ్బందులు పెట్టి సీఎం జగన్ ని డౌన్ డౌన్ అనే స్థాయికి తీసుకెళ్లారంటే.. మంత్రి వెల్లంపల్లి, అధికారులను ఏమనాలని ప్రశ్నించారు. ఓ ప్రముఖ ఐఏఎస్ అధికారి కూతురు అంతరాలయంలో కూర్చుని గంటలు గంటలు పూజలు చేయడం వాస్తవం కాదా అని అన్నారు. పండితులు వద్దని నివారించినా అధికారులు ఎందుకు ప్రోత్సహించారని అడిగారు. అసలు ఎటువంటి పూజలు చేశారో.. విచారించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాటలు అదుపులో పెట్టుకుని... వాస్తవాలను గ్రహించాలి...

### జనసేన నాయకులు మర్రిరెడ్డి ప్రసాద్



కడప (జనస్వరం) : పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కొత్తచెరువులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు జనసేన నాయకులు మర్రిరెడ్డి ప్రసాద్ పత్రికా ముఖంగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మమ్మల్ని ఎత్తి చూపడానికి మీరు ప్రతిపక్షంలో లేరు అధికార పక్షంలో ఉన్నారు. అది గుర్తుంచుకోండి. అలాగే కాంట్రాక్టర్లకు ఇవ్వవలసిన బాకీలు చెల్లిస్తే వారు ముందుకు వచ్చి వీటిని మరమ్మతులు చేస్తారు. పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న ఒక ప్రెస్ నోట్ తోనే భయపడి నాయకులు కాంట్రాక్టర్లతో సమీక్షలు పెట్టి రేయింబవళ్ళు కష్టపెట్టించి రోడ్లు వేయించారు. ఇదే సంగతి మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీకు నెల రోజులు గడువు ఇచ్చారు. అప్పుడు గుర్తుకు రాలేదా నియోజకవర్గంలో మరెన్నో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. దాని గురించి మీకు పట్టదా ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే మేము గుంతల పడ్డ రోడ్లు చూపిస్తానన్నారు. మా నాయకుడు పవన్ కల్యాణ్‌కి కూలి ఇవ్వడం కాదు. మీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుంటే చెప్పండి రాష్ట్రంలోని జనసేన పార్టీ క్యాడర్ అంతా చందాలు వేసుకొని రోడ్లు వేసి అందరికీ కూలీలు మేమే ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే మాటలు హద్దుల్లో పెట్టుకొని మాట్లాడాలని వాస్తవాలను గ్రహించాలని హితవు చేస్తూ పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న రోడ్లు దారుణంగా దెబ్బ తిన్న విషయం నిజం కాదా? రోడ్లలో గుంతలు బావులుగా ఉన్న విషయం నిజం కాదా? బహిరంగంగా చెప్పాలని రాష్ట్రంలోని మొత్తం రోడ్లు దారుణంగా ఉన్న విషయం వాస్తవం కాదా? అని జనసేన పార్టీ తరపున అడుగుతున్నామన్నారు.

## అడుగు కో గోయి గజానికో గుంత ?
### జనసేన నాయకులు మాదాల శ్రీరాములు

అరకు, (జనస్వరం) : అరకు నియోజవర్గం అందమైన అరకు లోయలో చూడవాలిసిన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. దేశ విదేశాల్లో నుండి ఏటా లక్షల్లో జనాభా అరకు పర్యటనకు వస్తుంటారని జనసేన నాయకులు మాదాల శ్రీరాములు అన్నారు. ఆయన మాట్లాడుతూ రోజుకు వేళల్లో వాహనాలు రాకపోకలు రాత్రి పగలు వాహన శోధకులు ప్రయాణాలు చేస్తుంటారు. అరకు పర్యటనకు వచ్చే వాహన శోధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి మండలం దముకు మొదలుకొని అరకు దుంబ్రిగుడా పర్యాటక ప్రాంతాలు సందర్శించాలనే పర్యాటకులు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి అని తీవ్ర విమర్శలు చేశారు.

## ప్రజా ప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం
### చిత్తూరు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య



చిత్తూరు, (జనస్వరం) : అమలు సాధ్యం కాని హామీలను గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తన ప్రమాణాలను "మాట తప్పం – మడమ తిప్పం" అని పాదయాత్ర సాక్షిగా ప్రమాణం చేసి దానిని విస్మరించారని చిత్తూరు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య అన్నారు. దశలవారీగా వృద్ధాప్య పింఛన్ల పెంపునకు బదులుగా, దశలవారీగా పింఛన్లు ఎలా కోతలు విధించాలనే ఆలోచనలో తలమునకలౌతున్నది. అందులో భాగంగానే వికలాంగుల పింఛన్లు "పరిశీలన" పేరుతో కోతలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల ఏరివేతలో భాగంగా సుమారు ఐదు లక్షల కార్డులను వివిధ కారణాలను చూపి రద్దు చేసి పేదల కడుపు కొట్టింది. విద్యార్థుల తల్లులకిచ్చే అమ్మ ఒడికి హాజరు 75 శాతం నిబంధనలతో కోతలు ప్రారంభించింది. ఇప్పుడు కరెంటు కోతలు కూడా ప్రారంభించబోతోంది. అందులో భాగంగానే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో కరెంటు కోతలు విధించబోతున్నట్లు సమాచార మాధ్యమాలల్లో వచ్చిన విషయం విదితమే. భవిష్యత్తులో ఈ కోతలు ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేయబోతున్నాయని, కోతలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలే ఈ ప్రభుత్వ అధికారానికి కోతలు విధిస్తారని ఆయన హెచ్చరించారు. "నవరత్నాలు" ఇస్తానని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వివిధ రకాల కోతలతో సామాన్యుడి జేబుకు "నవ రంధ్రాలు" పడేలా ప్రజల జీవనాన్ని ప్రభుత్వం చిన్నాభిన్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

# చిలకం మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



ధర్మవరం, (జనస్వరం) : తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామంలోని టీడీపీకి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీకి పెరుగుతున్న ప్రతిష్టకు మెచ్చి పెద్దఎత్తున తమ పార్టీలో చేరేందుకు సన్నద్ధులవుతున్నట్లు తెలిపారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ నిర్వహణ, ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరు, పథకాల అమలులోని ప్రశ్నిస్తున్న విధానాలకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. పార్టీ ప్రతిష్టకు, పార్టీ బలోపేతానికి పాటు పడాలని ఆయన పార్టీలో చేరిన వారిని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వీరాంజనేయులు, రాఘవ, రమేష్, రామాంజనేయులు, గంగాధర్‌లు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న విధివిధానాలకు మెచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జయరామంజనేయులు, సాంభ, ప్రకాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలో చేరినవారిలో సూర్యనారాయణ, హరి, అరుణ్, తరుణ్, శివయ్య, హరికిరణ్, కార్తీక్, అదెప్ప, యుగంధర్, సలీం, రాజ సుధాకర్, బాబులతో పాటు పలువురు ఉన్నారు.

# వైసీపీకి మళ్లీ ఛాన్సు ఇచ్చే పరిస్థితి లేదు

**- పాలకుల దాష్టీకాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు**

**- భవిష్యత్తు జనసేన పార్టీదే**

**- సంతనూతలపాడు నియోజకవర్గం జనసేన కార్యకర్తల సమావేశంలో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**ప్రకాశం, (జనస్వరం) :** రాజకీయాల్లో సంపాదించాల్సింది ఆస్తులు, అంతస్థులు కాదని%ా% అభిమానం, గౌరవం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వైసీపీ నాయకుల దాష్టీకాలు, అరాచకాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, మళ్లీ ఛాన్సు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేనజెండా ఎగరడం ఖాయమని, ప్రకాశం జిల్లాలోనూ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా పేర్నమిట్టలో సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ప్రకాశం జిల్లాలో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఇలాంటి ప్రాంతం నుంచి యువత వలసలు వెళ్లిపోవడం చాలా బాధనిపించింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు గడిపోయింది. ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి తీసుకురాలేకపోయారు. వచ్చిన పారిశ్రామికవేత్తలను కూడా బెదించడంతో అవి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తుపై బెంగతో వలసలు పోతున్నారు. ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉండి, వారికి అండగా ఉండేందుకు జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారు. వైసీపీ నాయకుల్లా అధికారం రాగానే దోచుకోవడానికి కాదు" అని అన్నారు.

**- చిత్తశుద్ధి, నిజాయతీనే వారిని గెలిపించింది**

"మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన వారందరూ కూడా చాలా చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వారే. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎన్నికల్లో నిలబడి చిత్తశుద్ధి, నిజాయతీతో ఇంటింటికి వెళ్లి ప్రదారం చేసి గెలిచారు. అక్రమ కేసులు, ప్రలోభాలకు లొంగకుండా నిజాయతీగా నిలబడినందుకే వాళ్లు ఈరోజు గెలుపొందారు. వీరే జనసేన పార్టీ భవిష్యత్తు నాయకత్వం. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క నియోజకవర్గంలో జనసేన జెండా ఎగిరే విధంగా కృషి చేయాలి. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని దాష్టికాలకు దిగినా లొంగకుండా పోరాటం చేయండి. మేము మీకు అండగా ఉంటాము" అని అన్నారు.

**- సంతనూతలపాడు నుంచి జనసేన అభ్యర్థే పోటీ చేస్తారు**

పార్టీ నిర్మాణం అంచెలంచెలుగా జరుగుతోంది. పార్టీ ఏర్పాటు చేసిన ఏ కమిటీలో అయినా యువత, మహిళలకు పెద్దపీట వేయమని పవన్ కళ్యాణ్ చెప్పారు. అందుకు తగ్గట్టు కమిటీల ఏర్పాటు ప్రక్రియ జరుగుతోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు నుంచి ఈ సారి జనసేన అభ్యర్థే పోటీలో నిలబడతారు" అని తెలియజేశారు. పార్టీ నాయకులు కందుకూరి బాబు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.పాకనాటి గౌతంరాద్, జిల్లా నాయకులు సుంకర సాయిబాబు, మలగ రమేష్, చిట్టి ప్రసాద్, ముత్యాల కళ్యాణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా వాటా 100 టీఎంసీ సాగు జలాలు అందించాలి



**అనంతపురం (జనస్వరం) :** జిల్లాలో 80శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇటు వర్షపాతం లేక అటు భూగర్భ జలాలు ఇంకిపోతూ అనావృష్టితో కనీసం జిల్లాలో 90 శాతం రైతులు సంవత్సరానికి ఒక పంటకు నోచుకోలేక పోతున్నారని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనాదిగా ఈ కరువు జిల్లాను పీడిస్తూ రైతులకు వ్యవసాయం కలసి రాక ఆకలిచావులతో, వలసలతో, కూలీలగానో, స్టోర్ బియ్యంపై ఆధారపడి అర్ధాకలితో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ జిల్లా వెనకబాటుతనానికి గురవుతోందన్నారు. వీటన్నింటికి ఒకటే పరిష్కారం అనంతపురం జిల్లా వాటా కింద 100 టీఎంసీ సాగు జలాలు అందించాలన్నారు. జనసేన పార్టీ తరపున జిల్లాలోని ప్రతి గ్రామం తిరిగి సాగుజలాలకై పోరాటం చేయదలచుకున్నామని, అందుకు భవిష్యత్తు కార్యచారణ రూపొందిస్తున్నామన్నారు. ఈ సాగుజలాలపై ఉపాధ్యాయులు 100 టీఎంసీ రామాంజనేయులు 15 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు. మేము కూడా జనసేన పార్టీ నుండి అనంతపురం జిల్లాకు 100 టీఎంసీ సాగుజలాలు అందేంతవరకు ఉద్యమం చేయ తలపెట్టినామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాస్, విశ్వనాథ్ జనసేన, సంతోష్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలను చీకట్లోకి నెడుతున్నారు



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ పాలిటెక్నిక్ కాలేజీ, విశాఖ ఐటిఐ కాలేజీ భూములను ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తనకా పెట్టడాన్ని నిరసిస్తూ పోరా పాలిటెక్నిక్ ఐటిఐ విద్యార్థులు, జనసేన నాయకులు ధర్నాకు దిగారు. ఈ కళాశాల ఎంతోమంది పేద దిగువ మధ్యతరగతి విద్యార్థుల తలరాతను మార్చే అని ప్రభుత్వ రంగాల్లో, దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఇందులో చదువుకున్న విద్యార్థులు ఉన్నారన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఈ కళాశాలను తనఖా పెట్టడం అంటే రాబోయే తరాల భవిష్యత్ ని చీకట్లోకి నెట్టడం అని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఈ రెండు కళాశాల భూములు తనకా నుంచి తప్పించాలని లేనిపక్షంలో మా ఈ ఉద్యమాన్ని తీవ్రస్థాయి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ముప్పిన ధర్మేంద్ర, నవీన్, భార్గవ్ సాయి, యశ్వంత్, రామకృష్ణ, వాసుదేవ్, సోమేశ్, దుర్గ నాయుడు, గౌతమ్, సతీష్, శివ, మహేష్, సత్తిబాబు, పొంగరాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# బోయల అభ్యున్నతికి బాటలు వేస్తాం



**- పవన్ కళ్యాణ్ దృష్టికి వాల్మీకిల సమస్యలు తీసుకెళ్తాం**

**- అనంతపురం జనసేన నాయకులు**

అనంతపురం, (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి బోయ వాల్మీకుల సమస్యలను తీసుకెళ్లి వారి అభ్యున్నతికి బాటలు వేస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ.వరుణ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని పలువురు వాల్మీకి సంఘం నాయకులు, జనసేన వాల్మీకి ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు టీసీ.వరుణ్ ను పార్టీ కార్యాలయంలో కలిశారు. వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యలను వరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీసీ.వరుణ్ మాట్లాడుతూ రాయలసీమ ముఖ్యంగా అనంతపురం జిల్లాలో బోయ వాల్మీకులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వారి స్థితిగతుల గురించి తనకు అవగాహన ఉందని, కుల వృత్తి లేని వారు అభివృద్ధి చెందాలంటే పాలకులకు ఎంతో చిత్తశుద్ధి కావాలన్నారు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ కావచ్చు ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ కావచ్చు వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాయని, క్షేత్రస్థాయిలో వారి అభ్యున్నతికి మాత్రం పాటుపడ లేదన్నది నిష్టూర సత్యమన్నారు. వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేసి వారి అభివృద్ధికి, విద్య, వైద్య సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పురోభివృద్ధికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో చర్చించి వాల్మీకి బోయ సామాజికవర్గానికి జనసేన అండగా నిలుస్తుందని జిల్లా అధ్యక్షులు టీసీ.వరుణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, కార్యదర్శి జయమ్మ, సంయుక్త కార్యదర్శి శివ, చంద్ర శేఖర్, రమేష్, నదిమిదొడ్డి శివయ్య, చంద్రశేఖర్, టీ.గోపాల్, దేవేంద్ర, సురేష్, అజయ్, అమర్, ప్రతాప్, డీ.హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి



**రాప్తాడు, (జనస్వరం) :** చెన్నేకొత్తపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో సిసి రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక జనసేన నాయకులు ఇటికోటి క్రాంతి కుమార్ అన్నారు. మట్టి రోడ్లు మొత్తం గుంతలు పడి వర్షాలు వచ్చినపుడు నీళ్లు నిలువ ఉంటున్నాయి. మురికి నీళ్ల కాలువలు కూడా లేక నీళ్లు మొత్తం దారిలోకి వస్తున్నాయి. దానికి సంబంధించిన ఫోటోలు వినతిపత్రానికి జతచేసి ఎంపిడిఓ కు అందించడం జరిగింది. క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీసీ కాలనీలో సిసి రోడ్లు మరియు మురికి కాలువలు వేయించి ప్రజల సమస్యను వీలైనంత త్వరగా తీర్చవలసిందిగా కోరామన్నారు. సత్వరమే ఈ సమస్యకు పరిష్కారం చూపని ఎడల ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## జనసేన నాయకులు మాదాసు నరసింహ

**కడప (జనస్వరం) :** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కొత్తచెరువులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రమదానం కార్యక్రమం చేసిన నిరసన కార్యక్రమంపైన ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. గుంతలు పడ్డ రోడ్లన్నీ మీరు మరమ్మత్తులు చేయండని చిట్వేలు జనసేన నాయకులు మాదాసు నరసింహ పత్రికా ముఖంగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మమ్మల్ని ఎత్తిచూపడానికి మీరు ప్రతిపక్షంలో లేరు అధికార పక్షంలో ఉన్నారు. అది గుర్తుంచుకోండి. అలాగే కాంట్రాక్టర్లకు ఇవ్వవలసిన బాకీలు చెల్లిస్తే వారు ముందుకు వచ్చి వీటిని మరమ్మతులు చేస్తారు. పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న ఒక ప్రెస్ నోట్‌తోనే భయపడి నాయకులు కాంట్రాక్టర్లతో సమీక్షలు పెట్టి రేయింబవళ్ళు కష్ట పెట్టించి రోడ్లు వేయించారు. ఇదే సంగతి మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీకు నెల రోజులు గడువు ఇచ్చారు. అప్పుడు గుర్తుకు రాలేదా నియోజక వర్గంలో మరెన్నో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. దాని గురించి మీకు పట్టదా ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే మేము గుంతల పడ్డ రోడ్లు చూపిస్తాను. మీరు శ్రమదానం చేయండి



కూలీ ఇస్తామని మాట్లాడటం మీకు సభ్యతగా ఉందా, అని నేను ప్రశ్నించుకున్నాను. పుట్టపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఈ సమస్యలన్నింటినీ తీరాల్సింది పోయి వాటిని మాకు చూపిస్తాను అనటం మీకు నియోజక వర్గ ప్రజల పట్ల ఎంతమాత్రం బాధ్యత ఉందో తెలియపరుస్తుంది. అలాగే ఎలక్షన్ల ముందు దుద్దుకుంట పేరు మీద వాటర్ సప్లై చేసిన మీరు ఎలక్షన్ల అయిపోయిన తర్వాత కనీసం సత్యసాయి వాటర్ సప్లై ఉద్యోగులకు ఐదు నెలల నుండి జీతాలు అందకుండా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం నుండి రావలసిన బిల్లులు ఇవ్వకుండా దాని బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ కంపెనీ వారు వెనక్కి వెళ్లేలా చేశారు. ఇప్పుడు ఆ బాధ్యతలు తీసుకోవడం కోసం టెండర్లు వేస్తే కనీసం ఒక్క కాంట్రాక్టర్ కూడా రాని పరిస్థితి. ముందు కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులు వచ్చేలా చూడండి వారి పరిస్థితి దయనీయంగా ఉంది. రాష్ట్రం దివాలా తీసే స్థితిలో ఉంది ఇది మీరు గుర్తించకపోతే మీ పార్టీకి 2024లో ప్రజలు బుద్ధి చెబుతారని విన్నవించారు. మీలాంటి అవినీతిపరులు పవన్ కళ్యాణ్‌కి కూలీ ఇస్తామని దిగజారుడు రాజకీయాలు చేయొద్దని, మీకు పవన్ కళ్యాణ్‌నీ విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. ఇలాంటి నీచపు రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని సూచించారు. పుట్టపర్తి నియోజక వర్గంలో భగవాన్ సత్యసాయి బాబా వారు ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచి నీరు, ఉచిత వైద్యం, రోడ్లు వేశారు, కానీ మీ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గంలోనీ ఆరు మండలాలలో మీరు చేసింది ఏమి లేదని మాదాసు నరసింహ అన్నారు.

# విజయవంతంగా కబాడీ పోటీలు

## ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** మెగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబాడీ పోటీలు సాయి అన్న గార్డెన్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో విజయవాడ నుండి మరియు పరిసర ప్రాంతాల నుండి 30 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ హజయ్యారు. ఈ సందర్భంగా విజేత మెగా బాయ్స్ టీంకి ట్రోఫీ, రూ.పది వేలు నగదు పోతిన మహేష్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఇజా స్కై బాయ్స్ టీంకు ట్రోఫీ, ఐదు వేల రూపాయలు నగదును నిర్వాహకులు బండి బాల తేజ, కోటి అందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జనసేన పార్టీ నాయకులు ఠాగూర్ అజయ్ వర్మ, గుండు అజయ్ కుమార్, వెన్నా శివశంకర్, శనివారపు శివ, కార్తీక్, వినయ్, నాని, శరత్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఎంతో అద్భుతంగా కబాడీ పోటీలు నిర్వహించిన మెగా యూత్ ఫ్రెండ్స్ ఎంతో అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు ఉత్సాహపరచాలని తెలియజేస్తూ నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన హనుమంతరావుకి, మురళీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్న చిన్న వ్యాపారస్తులకు

# అడ్వర్టైజ్మెంట్ పన్ను మినహాయింపు ఇవ్వాలి



## ఆళ్లగడ్డ జనసేన నాయకులు డిమాండ్

**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** ఆళ్లగడ్డ టౌన్‌లో చిన్న చిన్నషాపుల ముందు ఉన్నటువంటి నేమ్ బోర్డు మీద అడ్వర్టైజ్మెంట్ టాక్స్ చెల్లించాలంటూ మున్సిపల్ కమిషనర్ గారు, మున్సిపల్ చైర్మన్ గారు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కమిషనర్ పుల్లంపేట కిషోర్ గారికి ఆళ్లగడ్డ జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తులు గత కొన్ని నెలల నుండి కరోనా నేపథ్యంలో వ్యాపారం లేక షాపు బాడుగలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంటే ఈ ప్రభుత్వం అడ్వటైజ్మెంట్ పన్నులు వేయాలను కోవడం ఎంతవరకు కరెక్ట్ అని తెలియజేశారు. ఆళ్లగడ్డ ప్రజలు ఆస్తిపన్ను, నీటి పన్ను, చెత్త పన్నులు చెల్లిస్తున్న అడ్వర్టైజ్మెంట్ పేరుతో పన్నులు విధించాలని అనుకోవడం ఆళ్లగడ్డ ప్రజల మీద ఆర్థిక భారం మోపడం అని తెలియజేశారు. ఆళ్లగడ్డలో అత్యధికంగా అధికార పార్టీకి కార్పొరేటర్లను ఇచ్చిన ఆళ్లగడ్డ ప్రజలతో అధిక పన్నులు వసూలు చేయడం ప్రజలను నమ్మించి మోసం చేయడం కాదా అని తెలియజేశారు. అడ్వటైజ్మెంట్ పన్నులను చిన్న చిన్న వ్యాపారస్తులకు మినహాయింపు ఇవ్వకపోతే వ్యాపారస్తులతో కలసి మున్సిపల్ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ తరుపున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ట్రూఆఫ్ చార్జీలతో పేద ప్రజల మీద మరింత భారం మోపడం హేమమైన చర్యగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాబుహుసేని, ఆంజనేయులు, నరేంద్ర యాదవ్, బావికాడి గుర్రప్ప, రాజారాం, శీను, మద్దిలేటి యాదవ్, నయమత్ ఖాన్, తిమ్మరాజు యాదవ్, సుభాష్ తదితరులు


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl